క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

జూలపల్లి: మండలంలోని ఆదర్శ విద్యాలయంలోని వసతి గృహంలో కాంట్రాక్ట్ పద్ధతిలో అర్హత ఉన్న మహిళా అభ్యర్థుల నుంచి అసిస్టెంట్ కుక్ పోస్టుకు మంగళవారం నుంచి 15వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఎంపీవో కవిత తెలిపారు. 10వతరగతి పాసై 25 ఏళ్ల వయసు నుంచి 55 ఏళ్ల వరకుండాలని, గుర్తింపు పొందిన వసతి గృహంలో ఐదేళ్లు పని చేసిన అనుభవముండాలన్నారు. మండల పరిధిలో నివాసులు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో తెలుకుంటలోని కేజీబీవీ ప్రత్యేకాధికారికి ఈనెల 15 సాయంత్రం లోగా దరఖాస్తులందజేయాలని సూచించారు.

నేడు ఎల్లమ్మ బోనాలు

ఎలిగేడు: ధూళికట్ట గ్రామంలో మంగళవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ బోనాలు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు భూసారపు నర్సయ్యగౌడ్, ఉపాధ్యక్షుడు పూదరి వెంకటేశంగౌడ్ తెలిపారు. గౌడ కుల బాంధవులు విజయవంతం చేయాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలి

కమాన్‌పూర్: నాగారం, లింగాల గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ గ్రామాలకు చెందిన పలువురు సోమవారం ఇన్‌చార్జి ఎంపీడీవో సురేశ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామంలో పరిశుభ్రత లోపించి దోమలతో ఇంటింటా ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారని వాపోయారు. ఐట్ల పవన్‌కళ్యాణ్, లక్ష్మీమల్లు, రాంమూర్తి, అనిల్, సురేశ్ ఉన్నారు.

నేడు గ్రామాల్లో మెడికల్ క్యాంపులు

ఎలిగేడు: ధూళికట్ట, శివపల్లి గ్రామాల్లో జ్వరాలు ప్రబలుతున్నాయనే సమాచారం మేరకు మంగళవారం ఆ గ్రామాల్లో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయడంతోపాటు ఇంటింటి సర్వే చేపట్టనున్నామని మెడికల్ ఆఫీసర్ నిస్సి క్రిస్టీనా తెలిపారు.

ఆర్థిక సాయం

సుల్తానాబాద్: పట్టణంలోని 5వ వార్డుకు చెందిన మీరా హుస్సేన్ అనారోగ్యంతో బాధపడుతుండగా.. రూ.5వేల ఆర్థిక సాయాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు అందజేశారు.

రోడ్డు పనులు చేపట్టాలి

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ ఎల్కలపల్లి గేట్ ప్రధాన రహదారి దెబ్బతిని గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ సోమవారం రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆర్ఎఫ్‌సీఎల్ అధికారులకు వినతిపత్రం అందించారు.

మాజీ జెడ్పీటీసీకి సన్మానం

జూలపల్లి: తెలుకుంట గ్రామ పద్మశాలీ సంఘం సభ్యుడు, మాజీ జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్‌ను సన్మానించారు. ఐదేళ్లు మండల ప్రజలకు సేవలందించి పదవీ కాలం ముగియడంతో.. గ్రామంలోని మార్కండేయ ఆలయ ఆవరణలో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. సంఘ నాయకులు రాయమల్లు, చిప్ప శ్రీకాంత్, కనకయ్య, రమేశ్, వెంగళ కనకయ్య, బండి రాంనారాయణ, శ్రీనివాస్ తదితరులున్నారు.

రజక సంఘం పట్టణ అధ్యక్షుడికి..

సుల్తానాబాద్: రజక సంఘం పట్టణ అధ్యక్షుడు నిట్టూరి రాజేశంను బీజేపీ పట్టణ అధ్యక్షుడు కూకట్ల నాగరాజుయాదవ్ ఘనంగా సన్మానించారు. రజక సంఘం సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు నిట్టూరి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్, మైసయ్యను సన్మానించారు.

కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయండి

సుల్తానాబాద్: కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలని మున్నూరు కాపు యూత్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఆకుల స్వామివివేక్‌పటేల్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా కులగణన జరిపి స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు.

సోలార్ లైట్ల ఏర్పాటు

కమాన్‌పూర్: జూలపల్లి గ్రామానికి సింగరేణి సంస్థ ఆర్జీ–3 పరిధి ఓసీపీ–1 ఆధ్వర్యంలో 20 సోలార్ లైట్లను సోమవారం అందజేశారు. లైట్లను గ్రామంలోని మల్లికార్జున స్వామి ఆలయం, ముల్కలపల్లి రహదారి వెంట, శ్మశాన వాటిక వద్ద ఏర్పాటు చేశారు.

ఏరియా ఆసుపత్రిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

గోదావరిఖని: స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గుర్తుతెలియని వ్యక్తి సోమవారం మృతి చెందాడు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ఎవరైనా సంబంధీకులు ఉంటే మృతదేహాన్ని తీసుకెళ్లాలని పోలీసులు కోరారు.

ముళ్ల పొదలు తొలగించండి

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2 ఏరియాలోని శ్రీలంక షిర్కే క్వార్టర్స్ ఏరియాలో క్వార్టర్ల చుట్టూ పెరుగుపోయిన ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని సింగరేణి యజమన్యం తొలగించాలని వెంకట్రావుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ముత్యాలగౌడ్ కోరారు.



గోదావరిఖనిటౌన్: జీఎం లలిత్‌కుమార్ దంపతులకు సన్మానం



రామగుండం: భక్తుల పూజలు



సుల్తానాబాద్ శివాలయంలో..

శివాలయాల్లో పూజలు

రామగుండం: శ్రావణ మాసం రెండో సోమవారం పురస్కరించుకొని పట్టణంలోని శివాలయం, రాయదండి, అబాది రామగుండంలోని శివాలయాల్లో భక్తులు రుద్రాభిషేకం నిర్వహించారు. వేకువజాము నుంచే శివాలయాల్లో అభిషేక పూజలు నిర్వహించడంతో.. ఆలయాలన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

అన్నదానం

జూలపల్లి: మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ పూజారి ఉద్దండ రాజన్న ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాద వితరణ అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రారంభించారు. బీజేపీ మండల అధ్యక్షుడు కొప్పుల మహేశ్ ఆలయానికి రూ.8వేల విలువ గల సౌండ్ టైమర్‌ను అందజేశారు. లెక్కల ప్రతాప్‌రెడ్డి మాజీ సర్పంచులు గుడిపాటి రాజేశ్వరి, పోట్టాల మల్లేశం, బండి స్వామి, వజ్రారెడ్డి, బెజ్జెంకి రమేశ్, రాజలింగం సేట్, గుడిపాటి సంతోష్‌రెడ్డి, రాజేశ్వర్, వెంకటరమణ ఉన్నారు.

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని శివాలయంలో శివుడికి రుద్రాభిషేకం నిర్వహించారు. శివాలయం కమిటీ చైర్మన్ అల్లంకి భాగ్యలక్ష్మి సత్యనారాయణ దంపతులు పలు రకాల పండ్లు, పూలు, నైవేద్యాలు సమర్పించారు. అర్చకుడు మహేశ్ మాట్లాడుతూ.. నెల రోజులు దేవాలయంలో నిత్యం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

జీఎం పూజలు

గోదావరిఖనిటౌన్: స్థానిక పవర్‌హౌస్‌కాలనీలోని శివాలయంలో ఆర్జీ–1 జీఎం డి.లలిత్‌కుమార్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి వెంకటేశ్వర్లు జీఎం దంపతులను శాలువాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు.

మత్తు పదార్థాలతో భవిష్యత్ అంధకారం

పెద్దపల్లిరూరల్: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ భవిష్యత్తును బంగారుమయంగా తీర్చిదిద్దుకోవాలని బసంత్‌నగర్ ఎస్సై స్వామి అన్నారు. రాఘవాపూర్‌లోని మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాల విద్యార్థులతో కలిసి సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలను యువతకు అంటగట్టేందుకు కొందరు యత్నిస్తుంటారని, అలాంటి వారి సమాచారం పోలీసులకు తెలపాలన్నారు. విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు.

పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో డ్రగ్స్, ర్యాగింగ్, సైబర్ నేరాలపై పెద్దపల్లి ఎస్సై లక్ష్మణ్‌రావు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏఎస్సై రామస్వామి, ప్రిన్సిపాల్ రవీందర్ తదితరులున్నారు.

ఎలిగేడు: మాదకద్రవ్య రహిత సమాజం కోసం పాటుపడదామని ఎలిగేడు జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు మండల కేంద్రంలో ర్యాలీ చేపట్టి ప్రతిజ్ఞ చేశారు. తహసీల్దార్ స్వర్ణ, ఎంపీడీవో భాస్కర్‌రావు, హెచ్‌ఎం గంద్ర దేవేందర్‌రావు, పంచాయతీ కార్యదర్శి అంజలి పాల్గొన్నారు.

విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా దూరంగా ఉండి సన్మార్గంలో నడవాలని జూలపల్లి ఎస్సై శ్రీధర్ అన్నారు. సోమవారం ఎలిగేడు జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. దేవేందర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రాఘవాపూర్‌లో ర్యాలీ

రామగుండం: అంతర్గాం మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థులతో హరితహారం ర్యాలీ నిర్వహించారు. నిషేధిత మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే కష్టనష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వారితో ప్రతిజ్ఞ చేయించారు. అంతర్గాం ఎంపీడీవో ఎంఏ అలీం, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధర్మారం: యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఉన్నత విద్యపై శ్రద్ధ చూపిస్తే మంచి భవిష్యత్తుంటుందని పెద్దపల్లి సీఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ధర్మారం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తలమక్కి రవీందర్‌శెట్టి ఆధ్వర్యంలో సోమవారం మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ విద్యార్థులతో మార్కెట్ కమిటీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ మధుసూదన్‌రెడ్డి మాట్లాడారు. బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ సిరిపురం సత్యనారాయణ, ఎస్‌ఐ శీలం లక్ష్మణ్, లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ రాజేందర్, జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ ఎల్లారెడ్డి, కార్యదర్శి ముజాహిద్, కోశాధికారి కట్ట రమేశ్, వైస్ ప్రెసిడెంట్ ఇప్ప మల్లేశం, రీజినల్ సెక్రటరీ మునిందర్‌రెడ్డి పాల్గొన్నారు.



రామగుండం: ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీడీవో అలీం

రామగిరి: సెంటినరీకాలనీలోని మంథని జేఎన్టీయూ కళాశాలలో కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం నశ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మారుస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ పింగిలి కృష్ణారెడ్డి, సునీల్, ఓదేలు పాల్గొన్నారు.

కోల్‌సిటీ: మాదక ద్రవ్యాల రహితానికి దృఢ నిర్ణయం తీసుకుందామని రామగుండం నగరపాలక సంస్థ సిబ్బంది సోమవారం ప్రతిజ్ఞ చేశారు. రామగుండం నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శంకర్‌రావు, వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

గోదావరిఖనిలోని సిమ్స్ మెడికల్ కాలేజీలో మెడికోలకు మాదక ద్రవ్యాలపై ఏసీపీ రమేశ్, జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ రౌఫ్‌ఖాన్ అవగాహన కల్పించారు.

గోదావరిఖనిటౌన్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మత్తు పదార్థాల వినియోగంపై పోలీస్ అధికారులు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్ మాట్లాడారు. వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్‌ఐ–1 ఎల్.భూమేశ్, కళాశాల ప్రిన్సిపాల్ జైకిషన్ ఓజ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈపీ ఆపరేటర్లకు పదోన్నతులు కల్పించండి

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం రీజియన్ స్థాయిలో ఐదేళ్ల నుంచి డీ–గ్రేడ్‌లో విధులు నిర్వహిస్తున్న ఈపీ ఆపరేటర్లకు పదోన్నతులు కల్పించాలని రామగుండం రీజియన్ ఈపీ ఆపరేటర్లు కోరారు. సోమవారం యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్ భవన్‌లో మాట్లాడారు. సింగరేణి సంస్థలో వివిధ ఏరియాల్లో తమతోపాటు రిక్రూట్‌మెంట్ అయిన ఆపరేటర్లు సీ, బీ గ్రేడ్‌ల్లో ఉన్నారని అన్నారు. రామగుండం రీజియన్ ఈపీ ఆపరేటర్లు శ్రీనివాస్, మహిపతిబాబు, సత్యనారాయణ, మల్లేశ్, క్రాంతికుమార్, శ్రీహరి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పదోన్నతులు కల్పించాలని కోరుతున్న ఈపీ ఆపరేటర్లు

ఆమె కళ్లు సజీవం

కోల్‌సిటీ: తల్లి మరణించిన విషాదంలో కూడా ఆమె కుటుంబ సభ్యులు సమాజ హితం కోసం మృతురాలి నేత్రాలను దానం చేసి ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించి పలువురికి స్ఫూర్తిగా నిలిచారు. గోదావరిఖని జీఎంకాలనీకి చెందిన మల్లుబాయ్(61) కిడ్నీ సంబంధిత సమస్యలతో ఆదివారం రాత్రి మృతిచెందారు. దుఃఖంలో ఉన్న భర్త రామకృష్ణ, కొడుకులు ప్రేమ్‌సాగర్, విద్యాసాగర్, ఉదయ్‌సాగర్, కూతుళ్లు రమ్య–రవీందర్, మానస–కుమారస్వామి మృతురాలి నేత్రాలను దానం చేయడానికి ముందుకొచ్చారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కేఎస్ వాసు ఆధ్వర్యంలో మతురాలి నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ సతీశ్‌కుమార్ సేకరించి హైదరాబాద్ తరలించారు.

సీనియర్ జర్నలిస్టుకు కీర్తి పురస్కారం

రామగుండం: రామగుండం పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు, ఐజేయూ జాతీయ కమిటీ సభ్యుడు కోల లక్ష్మణ్‌కు తార ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నల్లవజ్ర కీర్తి పురస్కారం ప్రదానం చేశారు. ఎన్టీపీసీ ఈడీసీ ఆడిటోరియంలో ఇటీవల అవార్డులను అందజేశారు. సర్వాయి పాపన్న జీవిత చరిత్రను అధ్యయనం చేసిన పట్టణానికి చెందిన సింగం సత్తయ్యగౌడ్‌కు పురస్కారం అందజేశారు. సబ్ రిజిస్ట్రార్ సెంట్రల్ అడ్మినిస్ట్రేషన్ ఏవీ లక్ష్మినారాయణ, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ జెడ్పీటీసీ, బీజేపీ నియోజకవర్గ అధ్యక్షురాలు కందుల సంధ్యారాణి, తారా ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు సంకెన రాజేశ్, స్వామి, మ్యాజిక్ రాజా, దయానర్సింగ్ పాల్గొన్నారు.



రామగుండం: సన్మానిస్తున్న నాయకులు

రామగిరి: నల్లవజ్ర అవార్డు అందుకున్న సింగరేణి కార్మికుడు తాళ్లపల్లి నారాయణను సోమవారం సెంటినరీకాలనీ జీఎం కార్యాలయం ఆవరణలో ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు ఎన్.సుధాకర్‌రావు, కె.వెంకటేశ్వర్లు సన్మానించారు.

నగదు పంపిణీ హామీని అమలుపర్చండి

మంథని: మత్స్యకారులకు చేప పిల్లలకు బదులుగా నగదు పంపిణీ చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని అమలుపర్చాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ పోతరవేణి క్రాంతికుమార్ కోరారు. మత్స్యకారులకు ప్రతి సంవత్సరం జూన్ నెలలో అందించాల్సిన ఉచిత చేప పిల్లలు ఆగస్టు మాసం దాటినా పంపిణీ జరగలేదన్నారు.

సంక్షిప్త వార్తలు

● **పిల్లల సంరక్షణ చట్టాలపై అవగాహన**

పెద్దపల్లిరూరల్: పిల్లల సంరక్షణ కోసం అనేక చట్టాలు అందుబాటులో ఉన్నాయని, వాటిపై అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని మహిళా సాధికారిత కేంద్ర జెండర్ స్పెషలిస్టు సుచరిత, స్వప్న, సంధ్యారాణి అన్నారు. పెద్దకల్వలలో సోమవారం మహిళా సాధికారిత అవగాహన సమావేశం నిర్వహించారు.

● **హాస్టల్‌ను సందర్శించిన ఏఎస్‌డబ్ల్యూవో**

పాలకుర్తి: జయ్యారం గ్రామంలోని ఎస్సీ బాలుర వసతిగృహాన్ని సోమవారం మంథని డివిజన్ ఏఎస్‌డబ్ల్యూవో సత్యనారాయణ సందర్శించారు. హాస్టల్‌లోని సౌకర్యాలను పరిశీలించారు.

● **గర్భిణులకు సీమంతం**

ధర్మారం: సోమవారం కల్కి ఆలయంలో గర్భిణులకు చీరసారెలను కల్కి భగవాన్ ప్రతినిధి పుస్కూరి రామారావు అందించారు. 32 మందికి అందించి ఆశీర్వదించారు. గాజుల రాజు, చంద్రయ్య, ఈదుల శ్రీనివాస్, కరేటి వేణు, తుమ్మల తిరుపతి, బొమ్మగాని సతీశ్, అమ్మ భగవాన్ భక్తులు పాల్గొన్నారు.

● **ఏఐఎస్ఎఫ్ జెండావిష్కరణ**

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలో సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ వేడుకలు జరుపుకున్నారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి లెనిన్ జెండాను ఆవిష్కరించారు. నాయకులు శ్రీకాంత్, స్టాలిన్, సాయిరాం, ఆజాద్, సుమన్, రాకేశ్ పాల్గొన్నారు.

● **నేడు సింగరేణి గ్రీవెన్స్ డే**

గోదావరిఖని: సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మంగళవారం గ్రీవెన్స్ డే ఆర్జీ–1 ఏరియాలో నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్(పా) ఎన్వీకే శ్రీనివాస్ పేర్కొన్నారు.

రామగిరి: ఆర్జీ–3, ఏపీఏ ఏరియాల సింగరేణి ఉద్యోగులు, అధికారుల సమస్యల పరిష్కారానికి మంగళవారం ఆర్జీ–1లో నిర్వహించే గ్రీవెన్స్ డే సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు ఎన్.సుధాకర్‌రావు, కె.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.

● **నేడు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత**

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంలోని కేజీఎస్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఉదయం 11 గంటలకు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేయనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

● **కలెక్టర్‌కు ఫిర్యాదు**

పాలకుర్తి: బసంత్‌నగర్‌లో సర్వే నంబర్ 359లో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న గృహ నిర్మాణంపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన ముత్యం లక్ష్మణ్‌గౌడ్ సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఫిర్యాదు చేశారు.

● **లోకాయుక్తలో..**

పెద్దపల్లిరూరల్: జిల్లాలోని దేవాలయాల భూములను అక్రమంగా ఆక్రమించుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ సోమవారం లోకాయుక్తలో ఫిర్యాదు చేసినట్లు గోరక్షక్ జిల్లా అధ్యక్షుడు జాపతి రాజేశ్ తెలిపారు.

● **ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట**

రామగిరి: సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని ఆర్జీ–3 జీఎం ఎన్.సుధాకర్‌రావు అన్నారు. సోమవారం జీఎం కార్యాలయంలోని ఉద్యోగుల కోసం నూతన టేబుళ్లు, కుర్చీలతో ఏర్పాటు చేసిన క్యాంటీన్‌ను ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లుతో కలిసి ప్రారంభించారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ప్రతినిధులు ఎంఆర్‌సీరెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, ఎస్‌వోటూ జీఎం జి.రఘుపతి, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్‌రెడ్డి, డీవైపీఎంలు గుర్రం శ్రీహరి, సునీల్ ప్రసాద్, మతీన్ హుస్సేన్, రాజేశం, సివిల్ సూపర్‌వైజర్ బెల్లం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● **40 శాతం వాటా చెల్లించాలి**

గోదావరిఖని: సింగరేణి యాజమాన్యం 2023–24 ఆర్థిక సంవత్సరంలో సంస్థ సాధించిన వాస్తవ లాభాలను ప్రకటించి, అందులో 40 శాతం వాటా చెల్లించాలని బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు.



కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంలోని శివాలయం వీధి సీసీ రోడ్డు శిథిలమై గుంతలమయమైంది. ఫలితంగా రోడ్డుపై నీళ్లు నిలిచి దోమలు వ్యాపిస్తున్నాయి. దోమల విజృంభించడంతో ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. వాహనదారులు ప్రయాణించేటపుడు ప్రయాణికులు, పాదచారులపై బురద నీళ్లు పడుతున్నాయి. సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి.

– దాసరి సీను(చిరంజీవి), కాల్వశ్రీరాంపూర్ శివాలయం వీధి

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 98499 71500

రైల్వే సమాచారం (రామగుండం)

రామగుండం నుంచి ప్రతీ మంగళవారం బల్లార్షా, వరంగల్ ఇరువైపులా రాకపోకలు సాగించే వారాంతపు రైళ్లు



బల్లార్షా వైపు..

రైలు నం.12522 రప్తిసాగర్ ఎక్స్‌ప్రెస్ ఉదయం 10 గంటలకు
రైలు నం.12592 గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ ఉదయం 9.39 గంటలకు
రైలు నం.16093 చెన్నై ఎక్స్‌ప్రెస్ రాత్రి 6.58 గంటలకు
రైలు నం.16787 శ్రీవైష్ణోదేవి కాట్రా ఎక్స్‌ప్రెస్ రాత్రి 7.34 గంటలకు
రైలు నం.22352 పాటలీపుత్ర ఎక్స్‌ప్రెస్ ఉదయం 6.59 గంటలకు
రైలు నం.22683 లక్నో ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 2.29 గంటలకు
రైలు నం.22648 కొచ్చువెళ్లి ఎక్స్‌ప్రెస్ ఉదయం 10 గంటలకు

వరంగల్ వైపు..

రైలు నం.12688 మధురై ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 14.53 గంటలకు
రైలు నం.16094 చెన్నై ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 3.28 గంటలకు
రైలు నం.07648 సికింద్రాబాద్ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 2.42 గంటలకు
రైలు నం.22645 కొచ్చువెళ్లి ఎక్స్‌ప్రెస్ ఉదయం 10.30 గంటలకు
రైలు నం.20494 చండీగఢ్ ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 2.53 గంటలకు

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి సన్నిధిలో శ్రావణ మాసం సందర్భంగా సోమవారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 6 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	0	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	0	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	0	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	0	1,008
నందీశ్వర్ నాన్‌ఏసీ	0	560
నందీశ్వర సూట్స్	0	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	0	448
పార్వతీపురం స్పెషల్	0	672
పార్వతీపురం సాధారణ	0	336

– వేములవాడ

లోకల్ వాయిస్

అప్పులు తెచ్చి అభివృద్ధి చేశాం



సుల్తానాబాద్‌రూరల్: అప్పులు తెచ్చి గ్రామాభివృద్ధి చేశాం, నూతన జీపీ భవనం, సీసీ రోడ్ల కోసం ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.33లక్షల అభివృద్ధి పనులు చేసి నెలలు గడుస్తున్నాయి. బిల్లులు రాకపోవడంతో వడ్డీలు కట్టలేక అవస్థలు పడుతున్నాం.

– మోరపెల్లి మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్, కాట్నపల్లి

రక్తం నిల్వలు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిలో ఏ–పాజిటివ్ 2 యూనిట్లు, బీ–పాజిటివ్ 4 యూనిట్లు, ఓ–పాజిటివ్ 10 యూనిట్లు అందుబాటులో ఉన్నాయని బ్లడ్ బ్యాంకు ఇన్‌చార్జి సురేశ్ తెలిపారు. అత్యవసరమైన వారు సెల్ నంబరు 9441534430లో సంప్రదించాలి.

శ్మశాన వాటిక భూమి కబ్జాపై ఫిర్యాదు

ధర్మారం: నందిమేడారం గ్రామ శివారులోని ప్రభుత్వ భూమి(శ్మశాన వాటిక)ని గ్రామానికి చెందిన దర్శనాల రాజలింగు కబ్జా చేస్తున్నాడని ఆరోపిస్తూ గ్రామానికి చెందిన పలువురు సోమవారం తహసీల్దార్ రజితకు ఫిర్యాదు చేశారు.

ఇసుక డంపు చేసిన వ్యక్తిపై కేసు

సుల్తానాబాద్‌రూరల్: ఇసుకను డంపు చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు. నీరుకుల్ల(కొమండ్లపల్లి)కు చెందిన తిరుపతి అనే వ్యక్తి అక్రమంగా ఇసుకను డంపు చేసి లారీల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

అక్రమంగా ఇసుక రవాణా చేసినా.. డంపు చేసినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ సుబ్బారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఇసుక రీచ్ ప్రారంభం

ముత్తారం: ఖమ్మంపల్లి మానేరులో సాండ్ టాక్స్ ఇసుక రీచ్‌ను సోమవారం మైనింగ్ ఏడీ శ్రీనివాస్ ప్రారంభించారు.

కేఎల్ మహేంద్రకు నివాళి

గోదావరిఖని: కార్మిక నేత కేఎల్ మహేంద్ర వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

గోదావరిఖనిటౌన్: సంజయ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని ప్రకాశ్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. నాణ్యమైన ఆహారాన్ని అందించాలని హెచ్‌ఎం, ఉపాధ్యాయులకు సూచించారు.

జిల్లావాసులకు జాతీయ అవార్డు

మంథని: నాగారం గ్రామానికి చెందిన శ్రీశైలం జాతీయ అవార్డు అందుకున్నాడు. సోమవారం ఢిల్లీలో అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా భారతీయ విద్యాపీఠం ఆల్ ఇండియా యూత్ టీమ్ జీనిత్ ఇంటర్నేషనల్ సంస్థ చైర్మన్ మనీష్ గోవాయి కల్చరల్ మేనేజర్ మిథాలీ కాంబ్లీ చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు చెప్పారు.

ఖని యువకుడికి..

కోల్‌సిటీ: గోదావరిఖనికి చెందిన ఈదునూరి శంకర్ అంతర్జాతీయ యువజన దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని సోమవారం జాతీయ అవార్డును అందుకున్నారు.

దేశాన్ని కాపాడడం ప్రతీ ఒక్కరి బాధ్యత

గోదావరిఖని: దేశాన్ని కాపాడుకోవడానికి ప్రతీ ఒక్కరు బాధ్యతతో ముందుకు రావాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి అన్నారు. హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో మహనీయుల విగ్రహాల శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర నాయకులు మెరుగు హనుమంత్‌గౌడ్, గాండ్ల ధర్మపురి, కాసిపేట శివాజీ, కోడూరు రమేశ్, గుండబోయిన భూమయ్య, మిట్టపల్లి సతీశ్, గోపగాని నవీన్‌గౌడ్, పెద్దపల్లి రవీందర్, సుల్వ లక్ష్మీనారాయణ, బూడిద రమేశ్, అందే రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.